# D.N.R.COLLEGE(AUTONOMOUS), BHIMAVARAM

## DEPATMENT OF TELUGU


SRI T.CHITTIBABU

HEAD, DEPARTMENT OF TELUGU & SANSKRIT

**సంధులు :I. సంస్కృత సంధులు, II. తెలుగు సంధులు.**

**సంస్కృత సంధులు:**

**1. సవర్ణదీర్ఘ సంధి**

**2. గుణ సంధి**

**3. వృద్ధి సంధి**

**4. యణాదేశ సంధి**

**5. జశ్త్వ సంధి**

**6. శ్చుత్వ సంధి**

**7. అనునాసిక సంధి**

**8. విసర్గ సంధి**

**9. పరసవర్ణ సంధి**

**10. పరరూప సంధి**

**తెలుగు సంధులు:**

**1. ఉత్వ సంధి**

**2. ఇత్వ సంధి**

**3. అత్వ సంధి**

**4. యడాగమ సంధి**

**5. టుగాగమ సంధి**

**6. రుగాగమ సంధి**

**7. దుగాగమ సంధి**

**8. నుగాగమ సంధి**

**9. ద్విరుక్తటకార సంధి**

**10. సరళాదేశ సంధి**

**11. గ, స, డ, ద, వా దేశ సంధి**

**12. ఆమ్రేడిత సంధి**

**13. పుంప్వాదేశ సంధి**

14. త్రిక సంధి

15. పడ్వాది సంధి

16. ప్రాతాది సంధి

17. లు, ల, నల సంధి

సంధులకు సంబంధించి ఒక పదాన్నిచ్చి దాన్ని సరిగా విడదీయమని అడుగుతారు లేదా విభజించిన .సంధి సూత్రాలు రాయాల్సిన అవసరం లేకపోయినా .రూపాన్నిచ్చి సరిగా కలుపమని అడుగుతారు .అవగాహన కోసం సూత్రాలు తెలుసుకోవడం మంచిది

సంస్కృత సంధులు

1. సవర్ణదీర్ఘ సంధి

అ ఋలకు అవే అచ్చులు పరమైనా వాటి దీర్ఘాలు ఏకాదేశమవడాన్ని సవర్ణ దీర్ఘ సంధి-ఉ-ఇ-.అంటారు

ఉదా:

రామ రామాజ్ఞ = ఆజ్ఞ +

మహి మహీశుడు = ఈశుడు +

గురు గురూపదేశం = ఉపదేశం +

పితృ పితౄణం = ఋణం +

2. గుణ సంధి అర్‌లు ఏకాదేశ మవడాన్ని-ఓ-ఋలు పరమైతే క్రమంగా ఏ-ఉ-అకారానికి ఇ :

గుణస ఁధి అంటారు.

ఉదాసూర్యోదయం = ఉదయం + సూర్య :

మహా మహేశ్వరుడు = ఈశ్వరుడు +

ఇతర ఇతరేతర = ఇతర +

రాజ రాజర్షి = ఋషి +

3. వృద్ధి సంధిఅకారానికి ఏ :, ఐలు పరమైతే ఐకారాన్ని; ఓ, ఔలు పరమైతే ఔకారాన్ని; ఋ, ౠలు పరమైతే ఆర్ ఏకాదేశమవడాన్ని వృద్ధి సంధి అంటారుఐ ., ఔలను వృద్ధులు అంటారు.

ఉదా:

భువన భువనైక = ఏక +

అఖండ అఖండైశ్వర్యం = ఐశ్వర్యం +

పాప పాపౌఘం = ఓఘం +

పరమ పరమౌషధం = ఔషధం +

ఋణ ఋణార్ణం = ఋణం +

4. యణాదేశ సంధి రలు ఆదేశమవడాన్ని-వ-ఋలకు అసవర్ణా చ్చులు పరమైతే క్రమంగా య-ఉ-ఇ :

.యణాదేశ సంధి అంటారు''ఇకోయణచిః'' : ఇక్కులకు యణ (ఋ-ఉ-ఇ):ిణులు (ర-వ-య)

.పరమవుతున్నందు వల్ల ఇది యణాదేశ సంధి

ఉదా:

జయంతి జయంత్యుత్సవం = ఉత్సవం +

హిందూ హింద్వార్యులు = ఆర్యులు +

పితృ పిత్రార్జితం = ఆర్జితం +

5. జశ్త్వ సంధిపలకు అచ్చులు కానీ-త-ట-చ-క :, హలు కానీ-ర-వ-య-, వర్గ తృతీయ చతుర్థ

పంచమాక్షరాలు కానీ, పరమైతే గ, జ, డ, ద, బలు ఆదేశమవడాన్ని జశ్త్వసంధి అంటారు.

ఉదా:

తత్ తదరణ్యా భూములు = అరణ్యా భూములు +

అచ్ అజంతం = అంతం +

వాక్ వాగీశుడు = ఈశుడు +

కకుప్ కకుబంతం = అంతం +

సత్ సద్భావం = భావం +

6. శ్చుత్వ సంధి సకారత వర్గాలకు శకారచ వర్గాలు పరమైనప్పుడు శకారచ వర్గాలే :ఆదేశమవడాన్ని

శ్చుత్వ సంధి అంటారు.

(సకార(త వర్గం) (త థ ద ధ న-

(శకార (చవర్గం) (చ ఛ జ ఝ ఞ -

తపస్ (శ్శ =శ+(స)స్) తపశ్శమము = శమము +

సత్(చ్చ =చ - (త) త్)సచ్చరిత్ర=చరిత్ర+

సత్(జ్జ =జ+(త) త్) సజ్జనుడు =జనుడు+

విద్యుత్(చ్ఛ=శ +(త) త్) విద్యుచ్ఛక్తి=శక్తి+

7. అనునాసిక సంధి(ప-త-ట-చ-క) వర్గ ప్రథమాక్షరాలకు :'న, మ' అనునాసికాలు పర మైనపుడు ఆయా వర్గానునాసికాలు వికల్పంగా రావడాన్ని అనునాసిక సంధి అంటారు మయాది ప్రత్యయాలకు . .నిత్యముగా వస్తాయి

ఉదా:

వాక్ (నిత్యం=ఙ-క్) వాఙ్మయం =మయం +

జగత్ (వికల్పం) జగద్నాటకం =జగన్నాటకం =నాటకం +

(అనునాసికం రానపుడు వర్గ తృతీయాక్షరం(వికల్పం-ద-త) (

మృట్ మృణ్మయం =మయం +, మృడ్మయం (టకు అనునాసికం రానపుడు డకారం వికల్పం)

8. విసర్గ సంధిఅకారం పూర్వముందున్న విసర్గకు వర్గ తృతీయ :, చతుర్థ, పంచమాక్షరాలు అ-య-హ-గ -వర్గ తృతీయాక్షరాలు) .ఓకారంగా మారుతుంది - లలు పరమైనపుడు విసర్గ-ర-వ, జ, డ, బ, లు వర్గ చతుర్థాక్షరాలు ఘ), ఝ, ఢ, ధ, భ, లు(

వర్గ పంచమాక్షరాలు లలు పరమైనపుడు మాత్రమే-ర-వ-య-హ (అనునాసికాలు) మ్-న -ణ -ఞ -ఙ : .కొన్నిసార్లు రేఫ వస్తుంది .విసర్గ ఓకారంగా మారుతుంది

ఉదా:

అయః (ఓ =మ +యః) అయోమయం =మయం +

ఇతః +అధికం (ఓ =అ+తః) ఇతోధికం =

చతుః =ఆ +తుః) చతురాత్మ =ఆత్మ +'ర' కారం వచ్చింది(

తపః ఫలము .(ఫ కారం వర్గ ద్వితీయాక్షరమైనందు వల్ల విసర్గలో మార్పు లేదు) తపఃఫలం =

9. పర సవర్ణ సంధి పదాంతం ముందున్న :'త' కారానికి లకారం పరమైనపుడు 'ల' కారమే ఆదేశంగా రావడాన్ని పర సవర్ణ సంధి అంటారు తకారానికి లకారం వస్తే - త్) .'ల్ల' కారం వస్తుంది(

ఉదా:

భగవత్ (ల్ల =ల +త్) భగవల్లీల =లీల +

ఉత్ (ల్లే =లే+త్) ఉల్లేఖనం =లేఖనం +

విద్యుత్ (ల్ల =ల +త్) విద్యుల్లత =లత +

సుహృత్ (ల్లా =లా +త్) సుహృల్లాభం =లాభం +

10. పరరూప సంధిహల్ల :ుల్లోని అకారానికి అకారం పరమైతే రెండో పదంలోని మొదటి అచ్చు ఏకాదేశమవుతుంది.దీన్ని పరరూపసంధి అంటారు .

ఉదా:

సార సారంగము = అంగము +

(ర్ రకారంలోని అకారానికి = అ +'అ' కారం పరమై రకారానికి దీర్ఘం వచ్చింది(

సీమ + అంతము సీమంతము =

(మ్ అకారానికి అకారం పరమై అకార దీ +ర్ఘం వచ్చింది(

తెలుగు సంధులు

1. ఉత్వ సంధి హ్రస్వమైన ఉకారానికి మాత్రమే) ఉత్తునకచ్చుపరమైనప్పుడు సంధి నిత్యముగా వస్తుంది :

(ఇది వర్తిస్తుంది

ఉదా డు లోని ఉ కారానికి అకారం పరమై అకారం నిత్యంగా) రాముడతడు = అతడు + రాముడు :

(వచ్చింది

ప్రథమేతర విభక్తి శత్రర్థక చువర్ణంబులందున్న ఉకారానికి సంధి వైకల్పికం అవుతుంది.

ప్రథమా విభక్తి కాకుండా ఇతర విభక్తుల్లో శత్రర్థకమైన 'చున్' ప్రత్యయంలోని ఉకారానికి సంధి

వైకల్పికమని అర్థం.

వైకల్పికమంటే ఒకసారి సంధి జరిగిన రూపం, మరోసారి సంధి జరగని రూపం సిద్ధిస్తుంది.

ఉదా:

నన్నున్ = అడిగె +నన్నెడిగె (సంధి జరిగిన రూపం)

నన్నునడిగె (సంధి జరగని రూపం)

2. ఇత్వ సంధిఏమి) ఏమ్యాదుల్లో ఇత్తునకు సంధి వైకల్పికం .ఇత్తునకు సంధి వైకల్పికం :, మరి, అది,

అవి, ఇది, ఇవి, కాన్.మొదలైనవి ఏమ్యాదులు (

ఉదా:

ఏమి :అంటివి +

ఏమంటివి, ఏమియంటివి

(సంధి జరిగినసంధి జరుగన) (ి(

మధ్యమ పురుష క్రియలందిత్తునకు సంధి నిత్యం.

ఉదాచూచితిరిప్పుడు = ఇపుడు + చూచితిరి :

క్త్వార్థంబైన ఇత్తునకు సంధి లేదు.

భూతకాలిక అసమాపక క్రియ క్త్వార్థంబు

ఉదా(సంధి లేనందువల్ల యడాగమ రూపం) వచ్చియిచ్చి = ఇచ్చి + వచ్చి :

3. అత్వ సంధిబహు .అత్తునకు సంధి బహుళం :ళమంటే నిత్యం, నిషేధం, వైకల్పికం, అన్యవిధం అనే నాలుగు కార్యాలు ఉంటాయి.

నిత్యంగా జరిగేవి

ఉదా:

రామ (నిత్యం) రామయ్య = అయ్య +

సంధి జరగని నిషేధ రూపం

ఉదా:

దూత (యడాగమ రూపం) దూతయితడు = ఇతడు +

వైకల్పికంగా జరగడంసంధి జరిగిన రూపం :, సంధి జరగని యడాగమ రూపం రెండూ వస్తాయి.

ఉదా:

మేన (సంధి జరిగిన రూపం) మేనల్లుడు = అల్లుడు +

మేనయల్లుడు (సంధి జరుగని యడాగమ రూపం)

అన్యవిధం.సూత్రంలో సూచించని విధంగా కొన్ని హల్లులు వచ్చి చేరతాయి :

ఉదా:

తామర తామరపాకు = ఆకు +

పుగాగమం అన్య విధంగా వచ్చి చేరింది.

4. యడాగమ సంధి సంధి సంధి లేని చోట స్వరంబు కంటే పరంబైన స్వరంబునకు యడాగమంబగు : జరిగే అవకాశం లేనప్పుడు పర స్వరానికి ముందు 'య్' కారం ఆగమంగా వచ్చి చేరుతుంది.

ఉదా:

వెల వెలయాలు = ఆలు (య్) +

మా మాయమ్మ = అమ్మ (య్) +

5. టుగాగమ సంధికర్మధాయంలో ఉత్తునకు అచ్చు పరమైనప్పుడ :ౕ టుగాగమంబగుతుంది. వివరణనామవాచక :, విశేషణాలకు సంబంధించిన సమాసం కర్మధారయ సమాసం ఇందులో . పరస్వరానికి ముందు 'ట్' కారం ఆగమంగా వస్తుంది.

ఉదా:

కఱకుకఱకుటమ్ము = అమ్ము (ట్) +

కర్మధారయమున పేర్వాది శబ్దాలకు అచ్చు పరమైనప్పుడు టుగాగమంబువిభాషనగు.

పేర్వాదులుపేరు :, పొదరు, చిగురు, తలిరు.

ఉదా(టుగాగగం రానప్పుడు) పేరుటురము = ఉరము + పేరు :

6. రుగాగమ సంధి కర్మధారయంబున :'పేరాది' శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైనప్పుడు రుగాగమంబగు.

పేరాది శబ్దాలుపేద :, బీద, ముగ్ధ, కొమ, జవ, మనుమ, ఐదవ మొదలైనవి.

ఉదా:

పేద పేదరాలు = ఆలు + (ర్)

పరస్వరానికి ముందు 'ర్' కారం చేరి పేదరాలు రూపం వచ్చింది.

మనుమమనుమరాలు = ఆలు + (ర్)

కర్మధారయంబున తత్సమ పదాలకు 'ఆలు' శబ్దం పరమైనప్పుడు అత్వంబునకు ఉత్వంబు

రుగాగమవుతుంది.

(తత్సమ శబ్దాలుధీర :, గుణవంత, ధనవంత, సంపన్న, గంభీర, ధైర్యవంత మొదలైనవి(

ఉదా:

ధీర ధీరురాలు = ఆలు + ర్ +ధీరు = ఆలు +

గుణవంత గుణవంతురాలు =ఆలు+ ర్ + గుణవంతు = ఆలు +

7. దుగాగమ సంధి.తన శబ్దాలకు ఉత్తర పదంబు పరమైనప్పుడు దుగాగమంబు విభాషనగు -నా -నీ :

ఉదా:

నా (సంధి జరిగిన రూపం) నాదువిభుడు = విభుడు (దు) +

నా విభుడు (సంధి జరగని రూపం)

తన  సంధి ) తనదు కోపం = కోపం (దు) +జరిగిన రూపం(

తన కోపం (సంధి జరగని రూపం)

8. నుగాగమ సంధి.ఉదంత తద్ధర్మార్థ విశేషణానికి అచ్చుపరమైనప్పుడు నుగామమంబగు :

తద్ధర్మార్థకాలుభూత :, భవిష్యత్, వర్తమాన కాలాల్లో జరిగే క్రియలు హ్రస్వమైన ఉకారం చివర ఉన్న .

తద్ధర్మార్థక క్రియలకు అచ్చుపరమైతే నుగాగమం వస్తుందని స◌ూత్రార్థం.

ఉదా:

చేయు చేయునెడ = ఎడ (న్) +

వ్రాయు వ్రాయునది = అది (న్) +

షష్ఠీ తత్పురుష సమాస మందలి ఉకార, ఋకారంబులకు అచ్చుపరమైనప్పుడు నుగాగమంబగు.

ఉదా:

రాజు రాజునానతి = ఆనతి (న్) +

చెరువు చెరువునుదకం = ఉదకం (న్) +

9. ద్విరుక్తటకార సంధికుఋ :, చిఋ, కడు, నడు, నిడు శబ్దముల 'అ, డ'లకు అచ్చు పరమైనప్పుడు ద్విరుక్తటకారం ఆదేశమవుతుంది.

ఉదా:

కు కుట్టుసురు = ఉసురు +(ట్ట్) (ఋ)

చిఋ చిట్టెలుక = ఎలుక (ట్ట్) +

కడు కట్టెదురు = ఎదురు (ట్ట్) +

నడు నట్టిల్లు = ఇల్లు (ట్ట్) +

నిడు నిట్టూర్పు = ఊర్పు +

వివరణద్విరుక్తటక :ారమంటే ద్విత్వటకారమని అర్థం ద్విత్వటకారం ఆదేశంగా వచ్చి ఈ రూపాలు .

.వచ్చాయి

10. సరళాదేశ సంధి.ద్రుత ప్రకృతికం మీది పరుషాలకు సరళములగు :

ఉదాకలువలు + పూచెను :, పూచెను గలువలు.మారింది (గ) పరుషమైన కకారం సరళంగా :

ఆదేశ సరళాలకు ముందున్న ద్రుతానికి బిందు సంశ్లేషణలు విభాషనగు - గలువలు + పూచెను .

పూచెంగలువలు; పూచెన్గలువలుపూచెనుగలువలు :, పూచెగలువలు అనే నాలుగు రూపాలు

వస్తాయి అర సున్నా రూపం మరో సూత్రంతో .సమాసములందు స్వత్వ సంశ్లేషణ రూపాలుండవు .

.నిషేధానికి గురైంది 'పూచెంగలువలు' అనే ఒక్క రూపం మాత్రమే మిగులుతుంది.

11. గ, స, డ, ద, వా దేశ సంధి:

1. ప్రథమం మీది పరుషాలకు గ, స, డ, ద, వలు బహుళముగానగు ప్రథమావిభక్తిలో ఉన్న పదాలకు .

కచటతపలకు క్రమంగా గ) పరమైన పదాల్లో ఉన్న పరుషాలకు, స, డ, వలు.బహుళంగా వస్తాయి (

ఉదా:

వాడు వాడు గొట్టె = కొట్టె +

అపుడు అపుడుసనియె = చనియె +

2. ద్వంద్వ సమాసాల్లో పదాలపై పరుషాలకు గ, స, డ, ద, వలు ప్రాయికంగా వస్తాయి.

ఉదాతల్లిదండ్రులు = తండ్రి + తల్లి :

3. తెనుగుల మీది సాంస్కృతిక పరుషాలకు గ, స, డ, ద, వలు రావు తెలుగు పదాలకు పరంగా వచ్చిన . తత్సమ పదాల్లోని పరుషాలకు గ, స, డ, ద, వలు రావు.

ఉదా:

వాడు వాడు కంసారి = కంసారి +

వీడు వీడు చక్రపాణి = చక్రపాణి +

(ఈ ఉదాహరణలో క, చ అనే పరుషాలకు గ,స,లు రాలేదు(

12. ఆమ్రేడిత సంధి:

1. అచ్చునకు ఆమ్రేడితం పరమైనప్పుడు సంధి తరచుగానగు ఒక .ద్విరుక్తం పదరూపం ఆమ్రేడితం . పదాన్ని రెండుసార్లు ఉచ్చరించినప్పుడు రెండోసారి ఉచ్చరించినదాన్ని ఆమ్రేడితమంటార్ు.

ఉదా:

ఔర ఔరౌర (ఆమ్రేడితం) ఔర +

ఆహా ఆహాహా = ఆహా +

2. ఆమ్రేడితం పరమైనప్పుడు కడాదుల తొలి అచ్చు మీది వర్ణంబులకెల్లా అదంతంబగు ద్విరుక్తటకారంబగు కడ :కడాదులు), చివర, తుద, మొదలు, తెరువు, నడుమ మొదలైనవి(

ఉదా:

కకట్టకడ = కడ + ట్ట(డ)

చివచిట్టచివర = చివర + ర(ట్ట)

కడాదుల్లో తొలి అచ్చు తర్వాత వర్ణాలన్నింటికీ లోపం వచ్చి వాటి స్థానంలో అదంతమైన ద్విత్వట్టకారం వచ్చింది.

3. అందదుకు ప్రభృతులు యథా ప్రయోగంబుగా గ్రాహ్యములు.

ఉదా:

అందుకు అందదుకు = అదుకు +

చెర చెచ్చెర లాంటి రూపాలు యథావిధిగా గ్రహించవచ్చని చిన్నయ సూరి = చెర +అభిప్రాయం.

13. పుంప్వాదేశ సంధి కర్మధారయమందలి ము వర్ణానికి :'పుంపు'లగు ము వర్ణానికి 'పువర్ణం' బిందు పూర్వక పువర్ణం .రెండు రూపాలు వస్తాయి (ంపు)

ఉదా:

సరసము  =మాట +1. సరసపు మాట 2. సరసంపు మాట

విరసము  =వచనం +1. విరసపు వచనం 2. విరసంపు వచనం

14. త్రిక సంధి:

1. ఆ, ఈ, ఏ అనే సర్వనామాలను త్రికములు అంటారుకన్య +ఆ :ఉదా .

2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వం బహుళంగా వస్తుంది.

ఉదాక్కన్య +ఆ :

3. ద్విరుక్తంబగు హల్లు పరమైనప్పుడు ఆచ్చికంబగు దీర్ఘం హ్రస్వం అవుతుంది.

ఉదా అక్కన్య - అక్కన్య మూడు సూత్రాలతో =క్కన్య +ఆ :రూపం వస్తుంది.

## ఛందస్సు

పద్యాలలో గేయాలలో ఉండే మాత్రలు గురు లఘువులు, గణాలు, యతులు, ప్రాసలు మొదలైన వాటి గురించి తెలియజెప్పేది ఛందస్సు. పాదాది నియమాలు కలిగిన పద్య లక్షణాలను తెలుపునది చందస్సు. తెలుగు ఛందస్సు, సంస్కృత ఛందస్సు పై ఆధార పడి అభివృద్ధి చెందింది. పద్యాలను వ్రాయడానికి ఉపయోగించే ఛాందస్సు అంటారు. ఛందస్సును మొట్టమొదట సంస్కృతములో రచించిన వేదాలలో ఉపయోగించారు.

ఛందస్సు ద్విసంఖ్యామానంపై ఆధారపడి ఉంది.

ఛందస్సులో రెండే అక్షరాలు. గురువు, లఘువు.

గురువుని U తోటి, లఘువుని I తోటి సూచిస్తున్నారు.

ఏకమాత్ర(రెప్పపాటు) కాలంలో పలుకబడేది లఘువు.

ద్విమాత్రాకాలంలో పలుకబడేది గురువు.

రెండుకంటే ఎక్కువ మాత్రల కాలంలో పలుకబడే అక్షరాలను ప్లుతం అంటారు.

ఈ గురు లఘు నిర్ణయం ఒక అక్షరాన్ని పలికే సమయంపై ఆధార పడి ఉంటుంది. ఉదాహరణకు "అమల, అమ్మ, ఆవల, అండ"ఇందులో మొదటి పదము "అమల": అ మ ల మూడు అక్షరాలూ ఒక్కొక్కటి ఒక లిప్త కాలము మాత్రమే తీసుకుంటున్నాయి. రెండవ పదము "అమ్మ"ఇందులో మొదటి అక్షరము ఒక లిప్త కాలము ఆ తరువాతి మ్మ అక్షరము రెండు లిప్తల కాలము తీసుకుంటున్నది. అలాగే మూడవ పదము "ఆవల" ఆ = రెండు లిప్తలు, వ, లలు ఒక లిప్త కాలములు తీసుకుంటున్నాయి. ఇలా ఒక లిప్త కాలము తీసుకొను వాటిని లఘువు అని, రెండు లిప్త కాలము తీసుకొను వాటిని గురువు అని అంటారు.

### కొన్ని నియమాలు

1. దీర్ఘాలన్నీ గురువులు. (ఉదా: పాట = UI)

2. "ఐ", "ఔ" అచ్చులతో కూడుకున్న అక్షరాలు గురువులు. (ఉదా: ఔనులో "ఔ"గురువు, "సైనిక్"లో "సై"గురువు)
3. ఒక సున్నా, విసర్గలు ఉన్న అక్షరాలు అన్నీ గురువులే. (ఉదా: “అంగడి”లో సం గురువు, “దుఃఖము”లో దుః అనునది గురువు)
4. సంయుక్తాక్షరం లేదా ద్విత్వాక్షరం ముందున్న అక్షరం గురువు. (ఉదా: “అమ్మ”లో అ గురువు, “సంధ్య”లో భ గురువు). ఇది సాధారణంగా ఒకే పదంలోని అక్షరాలకే వర్తిస్తుంది.
5. ఒక వాక్యంలో రెండుపదాలున్నప్పుడు, రెండవ పదం మొదటి అక్షరం సంయుక్తమైనా మొదటి పదం చివరి అక్షరం గురువు అవదు. (ఉదా: అది ఒక స్తంభము అన్న వాక్యంలో "క"గురువు కాదు) అయితే రెండు పదాలు ఒకే సమాసంలో ఉంటే ఈ నియమం వర్తిస్తుంది.
6. ఉదా: అది ఒక రత్నస్తంభము అన్నప్పుడు "త్న"గురువు అవుతుంది
7. ఋ అచ్చుతో ఉన్న అక్షరాలు, వాటి ముందరి అక్షరాలూ (కృ, మొదలగున్నవి ) లఘువులు మాత్రమే.
8. ర వత్తు దాని ప్రత్యక్ష ముందు అక్షరములు కొన్ని సందర్భములలో లఘువులే! అద్రుచులోని అ లఘువు, సక్రమంలో స గురువు. అభ్యాసము ద్వారా వీటిని తెలుసుకోవచ్చు.
9. పొల్లుతో కూడిన అక్షరాలు గురువులు. (ఉదా: "పూచెన్ గలవులు"లో "చెన్"గురువు.)

*లఘువులు

- హ్రస్వాలు
- హ్రస్వద్విత్వాలు
- హ్రస్వసంయుక్తాలు

*గురువులు

- దీర్ఘాలు
- ఐ, ఔలతో కూడిన హల్లులు
- సున్నతో కూడిన అక్షరాలు
- విసర్గతో కూడిన అక్షరాలు
- పొల్లు హల్లుతో కూడిన అక్షరాలు

- ద్విత్వాక్షరాలకు ముందున్న అక్షరాలు
- సంయుక్తాక్షరాలకు ముందున్న అక్షరాలు

**గణ విభజన**

అక్షరాల గుంపును గణము అని అంటారు.
గణము అంటే మాత్రల సముదాయము. గురు లఘువుల సమూహం.
గణాలలో ఏక అక్షరం (ఒకే అక్షరం) గణాలు, రెండు అక్షరాల గణాలు, మూడు అక్షరాల గణాలు ఉంటాయి.

**ఏకాక్షర గణాలు**

అక్షరం గణంగా ఏర్పడుతుంది. అది గురువు లేదా లఘువు ఏదైనా కావచ్చు.
ఉదా: శ్రీ, సాయి, లం
యు, యు, యు

**రెండక్షరాల గణాలు**

రెండు అక్షరాలు కలిసి గణంగా ఏర్పడును. ఇవి నాలుగు రకాలు

1. లలము - II ఉద: రమ, క్రమ, సమ, ధన, అన్నీ కూడా లల గణములు
2. లగము (వ గణం) - IU ఉదా: రమా
3. గలము (హ గణం) - UI ఉదా: అన్న, అమ్మ, కృష్ణ
4. గగము - UU ఉదా: రంరం, సంతాన్

**మూడక్షరాల గణాలు**

ఇవి మూడక్షరాల కలయికలతో ఏర్పడేవి. కింది వాక్యాన్ని మననం చేసుకుంటూ వీటిని సులువుగా గుర్తుంచుకోవచ్చు.
య మా తా రా జ భా న స ల గం
ఐ యు యు యు ఐ యు ఐ ఐ ఐ యు

య మ తా రా జ భా న స ల గం యగణం కావాలంటే పై వాక్యంలో యతో మొదలుపెట్టి వరుసగా మూడక్షరాల గురు లఘువులను గుర్తిస్తే యగణం అవుతుంది. యతో మొదలుపెట్టి మూడక్షరాలు: య మా తా - లఘువు, గురువు, గురువు IUU అలాగే రాతో మొదలుపెట్టి మూడక్షరాలు (రా జ భా - UIU) రగణం అవుతుంది. ఈ విధంగా అన్ని గణాలను గుర్తుంచుకోవచ్చు

| | | | |
|---|---|---|---|
| 1 | ఆది గురువు | భ గణము | UII |
| 2 | మధ్య గురువు | జ గణము | IUI |
| 3 | అంత్య గురువు | స గణము | IIU |
| 4 | అన్నీ లఘువులు | న గణము | III |
| 5 | ఆది లఘువు | య గణము | IUU |
| 6 | మధ్య లఘువు | ర గణము | UIU |
| 7 | అంత్య లఘువు | త గణము | UUI |
| 8 | అన్నీ గురువులు | మ గణము | UUU |

**ఉపగణాలు**

1. రెండక్షరాలవి - 4 : గగ, గల, లగ, లల;
2. నాలుగక్షరాలవి - 10 : తగము, తలము, నగము, నలము, భగురు, భలము, రగము, రలము, మలఘు, సలము;
3. ఐదక్షరాలవి - 7 : నగలము, నగగము, నలలము, నలగము, సలలము, సలగము, సగలము.

ఉప గణములు అనగా పైవాటి సమ్మేళనంలో ఏర్పడేవి. ఇవి మూడు రకములు

1. సూర్య గణములు
2. ఇంద్ర గణములు
3. చంద్ర గణములు

**సూర్య గణములు**

1. న = న = III
2. హ = గల = UI

**ఇంద్ర గణములు**

1. భ = UII
2. ర = UIU
3. త = UUI
4. న గము = IIIU
5. స లము = IIUI
6. న లము = III

**చంద్ర గణములు**

1. భల = UIII
2. భగరు = UIIU
3. తల = UUII
4. తగ = UUIU
5. మలఘు = UUUI
6. నలల = IIIII
7. నగగ = IIIUU
8. నవ = IIIIU
9. సహ = IIUUI
10. సవ = IIUIU
11. సగగ = IIUUU
12. నః = IIIUI
13. రగురు = UIUU
14. నల = IIII

**వృత్తాలు**

వృత్తము: నియత గణములును యతిప్రాసములుగల పద్యము.

గణాలతో శోభిల్లుతూ, యతి ప్రాస లక్షణాలను కలిగి ఉన్నటువంటివి వృత్తాలు. ఇందు చాలా రకాలు ఉన్నాయి.

చంపకమాల

1. ఉత్పలమాల
2. శార్ధూలం
3. మత్తేభం

**జాతులు**

జాతులు మాత్రాగణములతో, ఉపగణములతో శోభిల్లును. జాతులకు కూడా యతి, ప్రాస నియమాలు ఉన్నాయి.

కందం

1. ద్విపద

**ఉప జాతులు**

1. తేటగీతి
2. ఆటవెలది

పాదం: పద్యమునందలి యొక చరణము. పద్యములో నాలుగవభాగము.

యతి: పద్యవిశ్రమస్థానము. ఛందస్సులో విరామ స్థానము.

ప్రాస: పద్యపాదమున రెండవ యక్షరము.

ప్రాస యతి: ప్రాసస్థాన అక్షరానికి యతిని పాటించడం.

పద్య పాదంలో రెండవ అక్షరానికి సాధారణ యతిమైత్రి స్థానంలో తరువాతి అక్షరానికి యతిని పాటించడం ప్రాసయతి అంటారు.

**ప్రాస నియమములు**

1. ప్రథమ పాదమందు ద్వితీయాక్షరము ఏ హల్లుండునో తక్కిన పాదములలో ఆ హల్లే ఉండవలయును.
2. ప్రాసాక్షరము ద్విత్వమైన, అన్ని పాదములందునూ అదే అక్షరము ద్విత్వముగను, సంయుక్తమైన అన్ని పాదములందునూ అదే హల్లు సముదాయము సంయుక్తముగను ఉండవలెను.

3. ప్రాస పూర్వాక్షరము గురువైన, అన్ని పాదములందునూ ప్రాస పూర్వాక్షరము గురువుగనూ, ప్రాస పూర్వాక్షరము లఘువైన, అన్ని పాదములందునూ ప్రాస పూర్వాక్షరము లఘువుగను ఉండవలెను.
4. ప్రాసాక్షరము పూర్ణబిందువుతో కూడిన, అన్ని పాదములందునూ అదే అక్షరము పూర్ణబిందువుతో ఉండవలెను.
5. ద-ధ, థ-థ, ఱ-ర, న-ణ, ల-ళ లకు ప్రాస కుదురును.

**యతి నియమములు**

ఈ క్రింది వర్ణసమూహములలో ప్రతి వర్ణమునకు మిగిలిన వాటితో యతి చెల్లును

1. అ, ఆ, ఐ, ఔ, హ, య, అం
2. ఇ, ఈ, ఎ, ఏ, ఋ
3. ఉ, ఊ, ఒ, ఓ
4. క, ఖ, గ, ఘ, క్ష
5. చ, చ, జ, ఝ, శ, ష, స
6. ట, ఠ, డ, ఢ
7. త, థ, ద, ధ
8. ప, ఫ, బ, భ, వ
9. న, ణ
10. ర, ఱ, ల, ళ
11. పు, ఫు, బు, భు, ము

కఖగఘఙ, చఛజఝఞ, టఠడఢణ, తథదధన, పఫబభమ లను వర్గములందురు. ప్రతివర్గములోను చివర ఉన్న అనునాసికమునకు,ముందు ఉన్న నాక్షరాలతో అవి పూర్ణ బిందు పూర్వకములైతే యతి చెల్లును. ఉదాహరణకు, తథదధన వర్గములోని అనునాసికమైన "న" కు "కంద" లోని "ద" కు యతి చెల్లును. ఉచ్చరణ పరంగా "కంద" ని "కంద" లా పలుకవచ్చు. అందువలన "న్ద"లోని "న"తో యతి కుదురును.

అటులనే, "మ" కు పూర్ణబిందుపూర్వకమైన య, ర, ల, వ, శ, ష, స, హ లతో యతి కుదురును.

యతి స్థానమున గాని యతి మైత్రి స్థానమున గాని సంయుక్తాక్షరమున్నచో అందులో ఏ ఒక్క అక్షరానికి యతి చెల్లినా సరిపోతుంది. ఉదాహరణకు, యతి స్థానములో “క్ష్మ” ఉన్న, అందులోని, “క”, “ష”, “మ” లలో ఏ అక్షరమునకైనా యతి కుదర్చ వచ్చును.

ఋకారముతో నున్న హల్లులకు యతి కుదురును. ఉదాహరణకు, “ద” కు “గ” యతిమైత్రి లేకున్ననూ, “దృ” కు “గృ” కు యతి కుదురును.

హల్లులకు యతి కుదుర్చునపుడు, హల్లుకి దానిపైనున్న అచ్చుకి కూడా యతి మైత్రి పాటించవలెను. ఉదాహరణకు, “తు” కు “ఒ” కు యతి చెల్లదు. “తు”(త+ఉ) లో ఉన్న “త” కు కూడా యతి కుదర్చవలెను.

**ప్రాసయతి నియమములు**

పాదమందలి మొదటి అక్షరమునకు, యతి మైత్రి స్థానములోనున్న అక్షరమునకు యతి కుదుర్చుటకు బదులు, పాదమందలి రెండవ అక్షరమునకును, యతి మైత్రి స్థానము తరువాతి అక్షరమునకు ప్రాస కుదుర్చుటను “ప్రాసయతి” అందురు. తేటగీతి, ఆటవెలది, సీసము మొదలగు పద్యములలో “ప్రాసయతి” వాడవచ్చు. ఉదాహరణకు, “వేడి గిన్నె చురక వాడిగా తగలగా” అన్నపాదంలో, “వే”కి “వా”కు యతి కుదరదు. కానీ, “వేడి”కి “వాడి”కి “ప్రాసయతి” కుదురుతుంది.

**ఉత్పలమాల**

భండన|భీము( డా|ర్తజన| బాంధవు(| దుజ్జ్వల| బాణతూ|ణ కో

UII UI U III U II UI I UIU IU

భ ర న భ భ ర వ

లక్షణాలు:

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతి పాదం భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలను కలిగిఉంటుంది.
3. ప్రతి పాదంలో 20 అక్షరాలు ఉంటాయి.
4. యతిస్థానం 10వ అక్షరం.

5. ప్రాస నియమం ఉంటుంది.

**చంపకమాల**

అనయ|ము దోష|మే పరు|లయందు|కనుంగొ|ని పల్కు|నట్టి యా

III IUI UII IUI IUI IUI UIU

న జ భ జ జ జ ర

లక్షణాలు:

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.

2. ప్రతి పాదం న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలను కలిగిఉంటుంది.

3. ప్రతి పాదంలో 21 అక్షరాలు ఉంటాయి.

4. యతిస్థానం 11వ అక్షరం.

5. ప్రాస నియమం ఉంటుంది.

**శార్దూలం**

కారే రా|జులు? రా|జ్యముల్ గ|లుగవే?| గర్వోన్న|తిం బొంద|రే?

UUU II U IUI IIU UUI UUI U

మ స జ స త త గ

లక్షణాలు:

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.

2. ప్రతి పాదం న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలను కలిగిఉంటుంది.

3. ప్రతి పాదంలో 19 అక్షరాలు ఉంటాయి.

4. యతిస్థానం 13వ అక్షరం.

5. ప్రాస నియమం ఉంటుంది.

**మత్తేభము**

తెలగా|ణమ్మున| గడ్డిపో|చయును| సంధించెన్| కృపాణ|మ్ము! రా

IIU U II UIU I II UU U IUU IU

స భ ర న మ య వ

లక్షణాలు:

1. పద్యంలో నాలుగు పాదాలుంటాయి.

2. ప్రతి పాదం స, భ, ర, న, మ, య, వ అనే గణాలను కలిగిఉంటుంది.

3. ప్రతి పాదంలో 20 అక్షరాలు ఉంటాయి.

4. యతిస్థానం 14వ అక్షరం

5. ప్రాస నియమం ఉంటుంది.

**పై నాలుగు పద్యాల లక్షణాలు**

| పద్యము | పాదాలు | గణములు | యస్థానం | అక్షరాలు | ప్రాసనియమం | ప్రాసయతి |
|---|---|---|---|---|---|---|
| ఉత్పలమాల | 4 | భ ర న భ భ ర వ | 20 | 10 | ఉంటుంది | లేదు |
| చంపకమాల | 4 | న జ భ జ జ జ ర | 21 | 11 | ఉంటుంది | లేదు |
| శార్ధూలము | 4 | మ స జ స త త గ | 19 | 13 | ఉంటుంది | లేదు |
| మత్తేభము | 4 | స భ ర న మ య వ | 20 | 14 | ఉంటుంది | లేదు |

ఉ - భ - 20 - 10

చ - న - 21 - 11

శా - మ - 19 - 13

మ - స - 20 - 14

పై నాలుగు పద్యాలలో అన్నింటిలోనూ నాలుగు పాదాలుంటాయి.

అలాగే ప్రాస నియమం ఉంటుంది. ప్రాస యతి వుండదు.

**కందం**

తెలుగు పద్యాలలో అత్యంత అందమైన పద్యంగా కనిపించింది. ఈ పద్యపు లక్షణాలు చూడటానికి కష్టంగా కనిపించినా ఇందులో గణాలన్నీ నాలుగుమాత్రల గణాలు కావడం వలన, ఈ పద్యం నడక సులువుగా పట్టుకుంటుంది. సుమతీ శతకములోని పద్యాలన్నీ కందపద్యాలే.

క. కందము త్రిశర గణంబుల,

నందము గా భ జ స నలము లటవడి మూటన్

బొందును నలజల నాఱిట,

నొందుఁ దుద గురువు జగణ ముండదు బేసిన్

లక్షణములు

పాదాలు నాలుగు

కందపద్యంలో అన్నీ నాలుగు మాత్రల గణాలే ఉంటాయి. గగ, భ, జ, స, నల ఇవి ఆ గణాలు

1. 1,3 పాదాలలో గణాల సంఖ్య 3
2. 2,4 పాదాలలో గణాల సంఖ్య 5
3. 1,3 పాదాలలో 1,3 గణాలు జ గణం కారాదు.
4. 2,4 పాదాలలో 2,4 గణాలు జ గణం కారాదు.
5. 2,4 పాదాల్లో మూడో గణం (యతికి ముందు వచ్చేది) జ కాని, నల కానీ అయి ఉండాలి.
6. 2,4 పాదాలలో చివరి అక్షరం గురువు. అంటే చివరి గణం గగ లేదా స అయి ఉండాలి.
7. పద్యం లఘువుతో మొదలైతే అన్ని పాదాలు లఘువుతో మొదలవ్వాలి. గురువుతో మొదలైతే అన్నీ గురువుతో మొదలుకావాలి.
8. 2,4 పాదాలలో మొదటి అక్షరానికీ నాలుగవ గణం మొదటి అక్షరానికి యతిమైత్రి కుదరాలి
9. ప్రాస పాటించాలి, ప్రాస యతి చెల్లదు

గణముల వివరణ

గగ గణము = UU { గురువు, గురువు }

భ గణము = UII { గురువు, లఘువు, లఘువు }

జ గణము = IUI {లఘువు,గురువు, లఘువు }

స గణము = IIU {లఘువు, లఘువు, గురువు}

నల గణము = IIII {లఘువు, లఘువు, లఘువు, లఘువు }

**ద్విపద**

ద్విపద: రెండు పాదములు గల పద్యము

లక్షణములు

1. ద్విపద తెలుగు ఛందస్సులో ఒకానొక జాతి పద్యరీతి.
2. ఈ పద్యానికి రెండు పాదాలు మాత్రమే ఉంటాయి.అందుకే దీనిని ద్విపద అంటారు.
3. ప్రతిపాదములోనీ మూడు ఇంద్ర గణాలు, ఒక సూర్య గణము ఉంటుంది.
4. మూడవ గణం యొక్క మొదటి అక్షరం.
5. ప్రాస ఉన్న ద్విపదను సామాన్య ద్విపద, ప్రాస లేని ద్విపదను మంజరీ ద్విపద అని అంటారు.

**తేటగీతి**

తేటగీతి తెలుగు ఛందస్సులో ఒకానొక జాతి పద్యరీతి.

తేటగీతి ఉపజాతికి చెందినది.

తేటగీతి పద్యం సూర్య, ఇంద్రగణాలతో ఏర్పడుతుంది.

ఒకరి| వర్షాస|నము ముంచ|కున్నఁ |జాలుఁ

III UUI IIU I UI UI

న త సల హ హ

సూర్య ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

పద్య లక్షణాలు:

1. తేటగీతిలో నాలుగు పాదాలుంటాయి.
2. ప్రతిపాదంలో వరుసగా ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, రెండు సూర్యగణాలు ఉంటాయి.
3. ఒకటోవ గణం మొదటి అక్షరానికి నాలుగో గణంలో మొదటి అక్షరం యతి మైత్రి.
4. ప్రాసయతి ఉన్న పద్యాన్ని అంతరాక్కరగా పిలుస్తారు.కాని అన్ని అంతరాక్కరలు తేటగీతులు కావు.
5. ప్రాస నియమం లేదు.

**ఆటవెలది**

ఆటవెలది తెలుగు ఛందస్సులో ఒకానొక జాతి పద్యరీతి.

ఆటవెలది ఉపజాతికి చెందినది.

"ఇనగణత్రయంబు-నింద్రద్వయంబును, హంసపంచకంబు- నాటవెలఁది" -అప్పకవీయము.

న హ హ సల సల

III UI UI IIUI IIUI

అ) బ్రతుక1వచ్చుఁ 1గాక1బహుబంధ1నములైన

హ హ హ హ హ

UI UI UI UI UI

ఆ) వచ్చుఁ 1గాక1లేమి 1వచ్చుఁ 1గాఁ క

హ న హ సల సల

UI III UI IIUI IIUI

ఇ) జీవ1ధనము 1లైనఁ 1జెడుగాక1పడుఁగాక

హ న హ హ న

UI III UI UI III

ఈ) మాట1దిరుగ1లేరు 1మాన1ధనులు

పై పద్యంలో 4 పాదాలున్నాయి.

1. ప్రతి పాదానికి ఐదు గణాలు ఉన్నాయి.
2. 1, 3 పాదాల్లో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్రగణాలు ఉన్నాయి.
3. 2, 4 పాదాల్లో ఐదు సూర్యగణాలు ఉన్నాయి.
4. ప్రతి పాదంలో 4వ గణంలో మొదటి అక్షరం యతి చెల్లింది.
5. ప్రాస నియమం లేదు.
6. ప్రాసయతి చెల్లును.

★ఇట్లాంటి లక్షణాలున్న పద్యాన్ని 'ఆటవెలది' పద్యం అని అంటారు.

'విశ్వదాభిరామ వినుర వేమ' అనే మకుటంతో ఆంధ్రులకు చిరపరిచితములైన వేమన పద్యాలన్నీ ఆటవెలదులే.

**సీసపద్యం**

ర సల ర సల

UIU I IU I UIU IIUI

కాకతీ ।యులకంచు ।గంట మ్రో ।గిననాడు

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

నగ నగ న హ

IIIU III U II I UI

కరకు రా ।జులకు త ।త్తరలు ।పుట్టె

ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

త ర ర సల

UU I UIU UIU IIUI

కాపయ్య । నాయకుఁ । డేపుసూ । పిననాడు

సల సల హ న

IIUI II UI UI III

పరరాజు ।లకు గుండె ।పట్టు ।కొనియె

సీసపద్య లక్షణం :

◆ఇందులో నాలుగు పాదాలుంటాయి.

◆ప్రతిపాదంలో ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు వరుసగా ఉంటాయి.

◆పద్యపాదం రెండు సమభాగాలుగా ఉంటుంది.

◆రెండు భాగాల్లోను మూడో గణంలోని మొదటి అక్షరం యతి లేదా ప్రాస యతి.

1వ గణంలో మొదటి అక్షరానికి 3వ గణంలో మొదటి అక్షరంతో, 5వ గణంలో మొదటి అక్షరానికి 7వ గణంలో మొదటి అక్షరంతో మైత్రి కుదరాలి.

◆ప్రాస నియమం లేదు. ప్రాసయతి ఉండ వచ్చు. అంటే పై సూత్రంలో చెప్పిన గణాలలో మొదటి అక్షరాలకు యతి మైత్రి బదులు రెండో జత అక్షరాలు ప్రాసలో ఉండవచ్చు. ఒకే అక్షరం అయి ఉండాలి (ఏ గుణింతమైనా సరే)

◆తేటగీతి లేదా ఆటవెలది దీనికి చివరగా ఉంటుంది.

సీస పద్యాన్ని ఒకేలాగా ఉంటే నాలుగు పెద్ద పాదాలుగా కానీ (1,1,1,1),
ఈ ఒక్కో పెద్ద పాదాన్ని రెండు చిన్న పాదాలుగా (1,2,1,2,1,2,1,2) మొత్తం ఎనిమిది పాదాలుగా వివరించవచ్చు.

సీస పద్యంలో భాగం కాకపోయినా, సీస పద్యం తరువాత ఒక గీత పద్యం ("ఆటవెలది"లేదా "తేటగీతి") వస్తుంది.

పై పద్యపాదాల్లో -

◆ఒక్కొక్కటి రెండు భాగాలుగా ఉన్నాయి.

◆రెండు భాగాల్లో కలిపి ఎనిమిది గణాలున్నాయి. (ఆరు ఇంద్రగణాలు +రెండు సూర్యగణాలు)

◆యతి, ప్రాస యతులు (కా-గ, ర-ర) (ప-పు; ప-ప) ఉన్నాయి.

◆ప్రాసనియమం లేదు. వీటిని బట్టి ఇది సీసపద్యం అని గుర్తించవచ్చు.

ఈ అచ్చ తెనుగు పద్యరీతులలో కచ్చితమైన గణాలు చెప్పకపోవటం వల్ల అన్ని పద్యాలు (అంటే ఒక పద్యంలోని అన్ని పాదాలు) ఒకే లయలో ఉండనవసరం లేదు. కానీ వీటి లయను గుర్తించడం అంత కష్టం కాదు. పద్యాలు పైకి చదువుతుంటే లయ దానంతటదే అవగతం అవుతుంది.